





HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

**శనివారం 27-12-2025** పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




## పాత్రికేయుల రిలే నిరాహార దీక్షకు సంఘీభావం

### ఇండ్ల స్థలాలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం ఎమ్మెల్యే

**నిర్మల్:** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు అర్హులైన పాత్రికేయులకు ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తానని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు శుక్రవారం సంఘీభావం తెలిపారు. పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేస్తామని చెప్పిన ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని అన్నారు. నిర్మల్ లో వందల ఎకరాల ప్రభుత్వ భూమిని ఢీ1 పట్టాల పేరుతో అన్యాక్రాంతం చేశారని దీనిపై పోరాటం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి తో మాట్లాడి ఇళ్ల స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.




# జ్ఞానం లేకపోడమే అజ్ఞానం

### కడ్తాల్ మహేశ్వర మహా పిరమిడ్‌లో 6వ రోజు వైభవంగా పత్రీజీ ధ్యాన మహాయాగం

- వేలాదిగా పాల్గొంటున్న ధ్యానులు
- ఆకట్టుకుంటున్న సాంస్కృతిక కార్యక్రమాలు

జ్ఞానం లేకపోవడమే అజ్ఞానమన్నారు బ్రహ్మర్షి పత్రీజీ. పరలోకాలున్నాయని తెలిసినవాడు జ్ఞాని, తెలియనివాడు అజ్ఞాని అని స్పష్టం చేసారు. మనం చనిపోయిన తర్వాత పరలోకాలకు వెళుతామని, పుట్టే ముందు పరలోకాలం నుంచి ఇక్కడి వచ్చామని తెలుసుకోవడమే జ్ఞాని అని,ఈ విషయాలు తెలియని వాడు అజ్ఞాని అని తెలిపారు. నాస్తికులను అజ్ఞానులంటారని, ఆస్తికులను జ్ఞానులంటారన్నారు. ఆస్తికుల్లో కూడా అందరూ జ్ఞానులు కారని, ధ్యానం చేసే వారు జ్ఞానం పొందగలరని స్పష్టం చేసారు. జ్ఞాని అనే వాడు ఎప్పుడూ ఏడవడని, పుట్టే ముందు అందరూ జ్ఞానులేనని, పుట్టిన తర్వాత అందరూ అజ్ఞానులుగా మారుతున్నారన్నారు. జ్ఞాని అనే వాడు ఏది కోరుకోడని, లేనిది కోరడని, ఉన్నది కాదనడని. అజ్ఞాని ఏది లేదో అదే కోరుకుంటాడని తెలిపారు. ధ్యానం చేస్తే అందరూ జ్ఞానువంతులవుతారని స్పష్టం చేసారు. జ్ఞాని అంటే బుద్ధి జీవుడని, అజ్ఞాని అంటే బుద్ధిలేని జీవుడన్నారు. పత్రీజీ ధ్యాన మహాయాగం 6 వ రోజు అంగరంగ వైభవంగా జరిగింది.

మిగతా 5లో



# కమ్యూనిస్టులు లేని పోరాటాలు లేవు.



- బడుగు బలహీన వర్గాల కోసం హక్కుల కోసం నిరంతరం ప్రజల, కర్షకుల పక్షాన పోరాటాలు చేస్తున్న పార్టీ సిపిఐ
- కలవేన శంకర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు
- పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించిన జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్

# రాష్ట్రంలో అవినీతి పాలన అవినీతి పార్టీలను పాత రేయాలి

**ఆదిలాబాద్ (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రాన్ని గతంలో పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి పాలన సాగిస్తోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. అందు చేతనే ఈ అవినీతి పార్టీల ను పాతరేసేందుకు ఆదిలాబా ద్ నుండే మార్పు మొదలు పె ట్టాలని పిలుపునిచ్చారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా పర్య టనలో భాగంగా జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన బీజేపీ స ర్పంచులు, ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లకు సన్మాన కార్య క్రమంలో ఆయన ముఖ్య అతి థిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎంపీ గోడం నగేష్, ఎ మ్మెల్యే పాయల్ శంకర్, బీజేపీ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్ ల తో కలిసి సర్పంచులను శాలు వాతో సత్కరించి అభి నందిం చారు. ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ



తెలం గాణలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే రాష్ట్ర పరిస్థితి బాగు పడుతోందన్నారు. అందుకోసం అసెంబ్లీలో బీజేపీ జెండా ఎగర వేయాలని పిలుపునిచ్చారు. నీతికి, నిజాయితీకి, అభివృద్ధి కి ప్రతిరూపం ఆనాటి ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి అని ఆయన అడుగుజాడల్లో ప్రస్తు త ప్రధాని నరేంద్ర మోడీ కొన సాగుతున్నారని అన్నారు. గ్రా మాల్లో అభివృద్ధి కార్యక్రమాల కు కేంద్రం నుండే నిధులు వస్తు న్నాయని, వాటిని రాష్ట్ర ప్రభు త్వం పక్కదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోందని ఆ రోపించా రు. ఈ కార్యక్రమంలో బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్, ఎమ్మెల్సీ మల్కా కొ మురయ్య, పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# కొత్త జోన్‌ల ఏర్పాటుతో ప్రజలకు మరింత మెరుగైన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయి

రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

**గండిపేట(క్రైం మిర్రర్):** కొత్త జోన్‌ల ఏర్పాటుతో ప్రజలకు మరింత మెరుగైన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్, శంషాబాద్ కొత్త జోన్ల ఏర్పాటుపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. ప్రకాష్‌గౌడ్ నిరంతరం చేస్తున్న కృషి ఫలించిందని, నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం, పరిపాలనా వికేంద్రీకరణ లక్ష్యంగా ఆయన ప్రతిపాదించిన రాజేంద్రనగర్, శంషాబాద్ కొత్త జోన్ల ఏర్పాటు ప్రక్రియ విజయవంతంగా పూర్తయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల చెంతకు పాలనను చేర్చాలనే లక్ష్యంతో మేము చేసిన విన్నపాన్ని మన్నించి రాజేంద్రనగర్, శంషాబాద్ ప్రాంతాలను ప్రత్యేక జోన్లుగా ప్రకటించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు అన్నారు. గత కొంత కాలంగా ఈ జోన్ల ఏర్పాటు కోసం తాను ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరిపామన్నారు. పరిపాలనలో వేగం ఏర్పడుతుందని, కొత్త జోన్ల ఏర్పాటుతో పౌర సేవలు మరింత వేగంగా, పారదర్శకంగా ప్రజలకు అందుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. శంషాబాద్, రాజేంద్రనగర్ ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఈ కొత్త జోన్లు మౌలిక సదుపాయాల మెరుగుదలకు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. అనుకున్నది సాధించి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆయనను అభినందించారు.





## గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌ల పాత్ర కీలకం

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

గండిపేట(క్రైం మిర్రర్): గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌ల పాత్ర ఎంతో కీలకమైనదని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. వనపర్తి జిల్లా నగరాల గ్రామ పంచాయతీ సర్పంచ్ గుంటి మహాదేవ్ శుక్రవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే అదృష్టం అత్యంత గౌరవనీయమైనదని, సర్పంచ్ పదవిని ప్రజలు నమ్మకంతో అప్పగించినందుకు ఆ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కె.రామకృష్ణారెడ్డి, బుద్వేల్ శ్రీరాములు, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రావణ్‌కుమార్, గంగాధర్, వెంకటేష్, శ్రీనివాస్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు ఉపకోట ప్రకటించాలి

మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు ఉపకోట ప్రకటించాలని మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు .మంచిర్యాల నగరపాలక సంస్థ పరిధిలోని ముల్కల్ల లో కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు ఉపకోట ప్రకటించకపోవడాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 1952 నుంచి అసెంబ్లీకి 94 మంది మహిళలు ఎన్నిక అయితే అందులో 54 మంది మహిళలు అగ్రకులాల మహిళలే అని, రాష్ట్ర జనాభాలో అగ్రకులాల మహిళల శాతం కేవలం రెండు శాతం మాత్రమే అని అన్నారు. రాష్ట్ర జనాభాలో బీసీ మహిళల శాతం 30 శాతం ఉన్నా బీసీ మహిళలు ఎన్నికయింది కేవలం ఎనిమిది మంది బిసి మహిళలు మాత్రమే అని, ఇది వివక్ష కాదా అని అడుగుతున్నామన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీసీ మహిళలకు పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు బిసి మహిళలకు జనాభా దామాషా ప్రకారం 30 శాతం వాటా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ అంశాన్ని మహిళా సమాజం ముందు ఎండగడతామని, బీసీ మహిళల ముందు బిజెపి ప్రభుత్వాన్ని దోషిగా నిలబెడతామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజెల్లి వెంకటయ్య ,శాఖ పూరి భీమ్సేన్ ,చంద్రగిరి చంద్రమౌళి, రాజన్న చారి, ఎస్ శ్రీనివాస్, ఆర్ వెంకటేట్ ,ఆర్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ ఆలయ అభివృద్ధికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్:** నిర్మల్ పట్టణంలోని ప్రియదర్శిని నగర్ కాలనీలో రూ. 30 లక్షలతో శ్రీ కార్య సిద్ధి హనుమాన్ ఆలయ ప్రహరీ గోడ (కాంపౌండ్ వాల్) నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ముందుగా హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, ఆడెపు సుధాకర్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, తాజా మాజీ కౌన్సిలర్లు నవీన్, నరేందర్, భూపతి రెడ్డి, స్థానిక నాయకులు గంజి రాజు, స్వప్నిక్ , పట్టణ బీజేపీ నాయకులు అల్లం భాస్కర్, శ్రీరామోజు నరేష్, వోద్నాల రాజు, భరత్, జింక సూరి, నర్సయ్య, ఉత్తూరు పోషెట్టి, మురళి, కన్నా, సతీష్, నంద కిషోర్, నూకల సంతోష్, భీమ్ రావ్, బంటి, తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఏఎన్ఎమ్ అందరిని రెగ్యులర్ చేయాలి

**నిర్మల్:** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఏఎన్ఎమ్ జిల్లా కమిటీ సమావేశం ఎస్ టియు భవనంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బొమ్మెన.సురేష్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ లెప్రసీ సర్వే చేయము.2021 నుండి 2024 సంవత్సరం లెప్రసీ డబ్బులు పెండింగ్ లో ఉన్నాయి వెంటనే విడుదల చేయాలి. 2024 డిసెంబర్ 29న ప్రభుత్వం రాత పరీక్ష నిర్వహించడం జరిగింది. ఫలితాలను విడుదల చేయాలి, మరియు ఎన్ సి డి ఆన్లైన్ విధానాన్ని రద్దు చేయాలి.సమాన పనికి సమాన వేతనం కల్పించాలి,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి,ఉద్యోగ భద్రత హామీ ఇవ్వాలి.ఔట్సోర్సింగ్ ఏఎన్ఎమ్ లకు నెలల పెండింగు వేతనాలు విడుదల చేయాలి, ఔట్సోర్సింగ్ ఏఎన్ఎమ్ పీఎఫ్ సమస్యను వెంటనే పరిష్కరించాలి,ఏజెన్సీ విధానాన్ని రద్దు చేయాలి,అవుట్సోర్సింగ్ ఏఎన్ఎం ఎంప్లాయ్ ఐడి ఇవ్వాలి. ఈ సమస్య పరిష్కారం కాకుంటే చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ( సీఐటీయూ) జిల్లా అధ్యక్షురాలు సుజాత, జిల్లా ప్రధాన కార్యదర్శి సరస్వతి,శోభ, లక్ష్మి, నుస్రత్ తదితరులు పాల్గొన్నారు



# సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన పార్టీ సిపిఐ.

- బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమాలు.
- 100 సంవత్సరాలలో పీడిత ప్రజల పక్షాన నిలిచిన పార్టీ.
- సిపిఐ 100 వసంతాల సందర్భంగా జెండా ఆవిష్కరణలో జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి.



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 26(క్రైమ్ మిర్రర్):** భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాడిన పార్టీ సిపిఐ అని ఆ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. బ్రిటిష్ సామ్రాజ్యవాధానికి వ్యతిరేకంగా ఎదురొడ్డి నిలిచిన పార్టీ సిపిఐ అని అన్నారు. ప్రపంచ చరిత్రలోనే ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా 100 సంవత్సరాల పాటు నిలిచిన పార్టీ సిపిఐ అని అన్నారు. పీడిత ప్రజల పక్షాన ఎన్నో సమస్యల పోరాటాలు నిర్వహించి దేశ చరిత్రలో ఎన్నో విజయాలు సాధించిందని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో సిపిఐ పార్టీ పోరాటంతోనే మహత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సాధించామని అన్నారు. కానీ ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం ఆ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ పార్టీ తరఫున సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లుగా గెలుపొందిన వారిని మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు గ్రామాలు అభివృద్ధి పథంలో నడిచేలా పనిచేయాలని సూచించారు. గ్రామంలోని సమస్యలను పరిష్కరించడంతోపాటు పార్టీ పటిష్టత కోసం కూడా నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య,ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా నాయకులు ఎండి ఇమ్రాన్, చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ,సర్పంచ్ లు ముత్యాల అంజయ్య, కురిమిద్దె వినోద, ఉప సర్పంచ్లు పల్లె మల్లారెడ్డి, రావుల ప్రశాంత్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డు మెంబర్లను సన్మానించిన- గోపి రజక



**ముటకొండూర్, డిసెంబర్ 26(క్రైమ్ మిర్రర్):** ప్రజలు నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను ప్రజాప్రతినిధులుగా నిబద్ధతతో సేవలందించాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జిల్లాలోని పలు గ్రామాల్లో సర్పంచ్, ఉప సర్పంచ్ ,వార్డు మెంబర్ లుగా ఎన్నికైన రజక సంఘం నాయకులను శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా, ముటకొండూర్ మండలం వల్టూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం జిల్లా యూత్ అధ్యక్షులు గట్టికొప్పుల నవీన్ అధ్యక్షతన ముఖ్యఅతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, మాజీ సర్పంచ్ నెమ్మాని సుబ్రహ్మణ్యం , జిల్లా అధ్యక్షులు జూపల్లి నాగేష్ హాజరై నూతన ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించి అభినందించారు. వల్టూర్ సర్పంచ్ గా గట్టికొప్పుల సరిత -మచ్చేంధర్ ,మొరిపిరాల గ్రామ సర్పంచ్ గా అంబోజు ధనమ్మ-శంకరయ్య. వల్టూర్ గ్రామ వార్డు మెంబర్లు గట్టికొప్పుల మేఘన - మహేందర్ ,గట్టికొప్పుల యాదలక్ష్మీ-మచ్చేంధర్ ,.గట్టికొప్పుల దివ్య - శ్రీరాం కో- ఆప్షన్ మెంబర్) , బస్వపూరం గ్రామ వార్డు మెంబర్ ముదిగొండ హేమలత -జమ్మయ్య . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎలిమినేటి వెంకటేష్, మరిపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బొల్లారం జహాంగీర్,జిల్లా సంయుక్త కార్యదర్శి జూపల్లి నర్సిములు, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి అంజయ్య , జిల్లా నాయకులు గొలనుకొండ పాండు,కాంబోజు నాగరాజు ,జి.మల్లేష్ పాల్గొన్నారు

# బాలాజీ నగర్ లో ఘనంగా మాజీ ప్రధానమంత్రి వాజపేయి జయంతి ఉత్సవాలు

**కూకట్ పల్లి, డిసెంబర్ 26 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ 115వ డివిజన్ విజయదుర్గా టిఫిన్ సెంటర్ సమీపంలో భాజపా డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో భారతరత్న, భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి 101వ జయంతి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి అసెంబ్లీ, నిజామాబాద్ జిల్లా బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు, తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు సూర్యరావు హాజరై వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా స్వెటర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి మాధవరం కాంతారావు మాట్లాడుతూ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలకు గాను భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించింది, ఆయన చేసిన అభివృద్ధి పనులు లక్షలాది మంది భారతీయుల జీవితాలను ప్రభావితం చేశాయని అన్నారు. ఆయన్ని స్మరించుకుంటూ మోడీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న 'సుపరిపాలన దినోత్సవంగా' జరుపుకుంటుందని గుర్తు చేస్తూ, దేశ ప్రజలందరికి ఈ సందర్భంగా కాంతారావు సుపరిపాలన దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు సూర్యారావు, శ్రీకర్ రావు, వినోద్ గౌడ్, భగవంత్ రెడ్డి, సంతోష్, సోమశేఖర్ రెడ్డి, వినోద్, తోట రమేష్, ఆకుల రాము, రవి కుమార్, కర్ర వేణు గోపాల్, కోటేశ్వరరావు, అర్జున్, సూరిబాబు, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.





# మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ను కలిసిన మద్దులపల్లి సర్పంచ్ ఎల్లుల సరిత

- పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం మద్దులపల్లి సర్పంచిగా నూతనంగా ఎన్నికైన ఎల్పుల సరిత వార్డు సభ్యులతో కలిసి హైదరాబాదులో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. మంత్రి శ్రీధర్ బాబు సర్పంచి సరిత, ఉప సర్పంచ్ లచ్చిరెడ్డి, యువకులు మహి, సురేష్, విజయ్, సడవలికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చకినారపు సంతోష్, చకినారపు తేజస్విని, పూతల శ్రావణి, పిప్పిరెడ్డి లచ్చిరెడ్డి (ఉపసర్పంచ్), పూతల దేవిక, పూతల వెంకటేష్, కోరాళ్ళ మనక్క, చాకినరపు శ్రీజ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు బన్సోడ రామారావు, నాయకులు సురేందర్, సమ్మయ్య, దుర్గయ్య, రాకేష్, రవి మరియూ పాల్గొన్నారు.

# నిషేధిత చైనా మంజాలు విక్రయిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవు

చైనా మాంజ విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** నిషేధిత మోనో గోల్డ్ (చైనా) మంజాను అక్రమంగా నిల్వ చేసి, అధిక ధరలకు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తుల పై కేసు నమోదు చేసి చైనా మాంజాను స్వాధీనం చేసుకున్న సంఘటన మల్కాజ్గిరి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.సీఐ తెలిపిన వివరాల ప్రకారం గౌతమ్ నగర్ ప్రాంతంలో నివసించే ఆర్. శివ కుమార్(22) చిట్టలూరి కల్యాణ్( 23 ) మరియు మరో వ్యక్తి అక్రమంగా చైనా మంజాను నిల్వ చేసి విక్రయిస్తున్నట్లు సమాచారం మేరకు మల్కాజ్గిరి పోలీసులు తనిఖీలు చేయగా వారి వద్ద అక్రమంగా కలిగి ఉన్న నిషేధిత చైనా మంజాను ఉన్నట్లు గుర్తించారు.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం చైనా మంజా తయారీ, నిల్వ, రవాణా మరియు విక్రయం పూర్తిగా నిషేధించబడినవి. దీనిని కలిగి ఉండటం గానీ, విక్రయించడం గానీ చట్టపరంగా నేరం అని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని మల్కాజ్గిరి పోలీసులు హెచ్చరించారు.





## ముఖ్యమంత్రి సలహాదారుడు వేంనరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కల ఐలయ్య యాదవ్

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 26(క్రైమ్ మిర్రర్):** ఝముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కల ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో శు క్రవారం నరేందర్ రెడ్డిని కలిసి పుష్పగుచ్చాలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తుందని, రాష్ట్రం మరింత ప్రగతి పథంలో పయనించనుందని ఆశా భావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. నరేందర్ రెడ్డి ని కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు నెట్టు శ్రీకాంత్, కరెంటోతు గోపి తదితరులు పాల్గొన్నారు

## ఆకట్టుకున్న భాష్యకార సిద్ధాంత పీఠాధిపతులు అనంత భూషిత శ్రీ త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి వారి ప్రసంగం...

**చండూరు, క్రైమ్ మిర్రర్:** నల్లగొండ జిల్లా చండూరు పట్టణ కేంద్రంలో ఉన్న శ్రీ సీతారామస్వామి దేవాలయానికి ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఈరోజు భాష్యకార సిద్ధాంత పీఠాధిపతులు అనంత భూషిత శ్రీ త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి ల విచ్చేసినారు. ఆలయ ప్రధాన అర్చకులు కందాల కృష్ణమాచార్యులు, శ్రీనివాసాచార్యులు, శ్రీ చక్రాచార్యులు, శ్రీమన్నారాయణ చార్యులు పూర్ణకుంభ స్వాగతం పలకగా చండూరు శ్రీ వెంకటేశ్వర స్వామి భజన బృందం మరియు శ్రీ ఆంజనేయ స్వామి భజన బృందం శ్రీరామ నామ సంకీర్తనలతో మరియు మేళతాళాలతో ఆహ్వానించడం జరిగినది. ఈ సందర్భంగా స్వామి వారు మాట్లాడుతూ భద్రాచల శ్రీ రామాలయం మూలవిరాట్ మాదిరిగానే చండూరు శ్రీ సీతారామాలయం మూలవిరాట్ ఉండటం,300 సంవత్సరాల చరిత్ర కలిగిన సీతారామస్వామి దేవాలయాన్ని సందర్శించడం నా అదృష్టం గా భావిస్తున్నాను తెలియజేస్తూ భక్తులకు భగవద్భాషణములు అందజేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో రాజు దొరవారు కటకం రమేష్ చారి, కోమటి వీరేశం,పులిపాటి ప్రసన్న,కొంపల్లి అచ్చాలు , బండారు నాగేశ్వరరావు,చండూరు పుర ప్రముఖులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందడం జరిగినది.



# పేదల కోసం కార్మిక, కర్షకుల కోసం పోరాడే పార్టీయే సిపిఐ

**-ఉప్పల ముత్యాలు**



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి జెండా ఎగరవేశారు,ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎలగందుల అంజయ్య లు పాల్గొని ఈ సందర్భంగా సంయుక్తంగా మాట్లాడారు,భారతదేశంలో 1925 ఆవిర్భవించి దేశ స్వతంత్రం కోసం ఎన్నో ఉద్యమాలు ప్రాణ త్యాగాలు చేసి స్వాతంత్రం కోసం దేశంలో ఉన్న కార్మికులు కర్షకులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని తెలిపారు. నాటి నుండి నేటి వరకు పేద మధ్యతరగతి ప్రజల పక్షాన ఉంటూ ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ అనేక పోరాట రూపకల్పన చేసింది సిపిఐ పార్టీ అని అన్నారు. పేద ప్రజల సమస్యలను పరిష్కరించడం ఒక్క సీపీఐకే దక్కుతుందని తెలిపారు. ప్రజల యొక్క సమస్యలను పోరాటాల ద్వారా సఫలీకృత విజయాలను తెస్తోందని ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి పరిష్కరించే దిశగా ఎన్నో పోరాటాలు చేసి ప్రజలకు న్యాయం చేకూర్చడం ఒక సిపిఐ మాత్రమేనని అన్నారు. మతోన్మాద బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించాలని,ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలను నిర్వహిస్తామని నిరంతరం ప్రజల కోసం,వారి సమస్యల కోసం,పేద మధ్యతరగతి,బడుగు బలహీన వర్గాల కోసం, భారత కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు వారి వెంట ఉండి,ఎన్నో ఉద్యమాలు చేసి, ప్రజల కోసం ప్రజలతో ఉండి పని చేసే పార్టీ మన భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ పార్టీ దేశంలోనే వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని,సిపిఐ పేదల కోసం,భూముల కోసం,భుక్తి విముక్తి కోసం,పోరాటాలు చేసి కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం త్యాగాలను చేసిన పార్టీ మన సిపిఐ పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పోలేపాక యాదయ్య,పట్టణ కార్యదర్శి సల్వాద్రి రవీందర్,బీసీ సంఘం నాయకులు సాయిని యాదగిరి,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సిద్దాల సాయికుమార్, బొడిగ సుదర్శన్,పులిపలుపుల మల్లేశం,మచ్చ లక్ష్మీనారాయణ, సొప్పరి వెంకటేశం, ఎడవల్లి వేణు,ఆటో యూనియన్ నాయకులు ఎనుగుల ఉప్పలయ్య, సోమయ్య,సైదులు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో వీర బాలల దినోత్సవం ఘనంగా...!



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** బీజేపీ ఆధ్వర్యంలో టీఆర్ నగర్‌లోని గురు ద్వారాలో జాతీయ వీర బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీర్ బాల్ దివస్ అభియాన్ జిల్లా కన్వీనర్ మర్రిపెల్లి సత్యం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 26న వీర బాలల దినోత్సవాన్ని అధికారికంగా జరుపకూడదని డిమాండ్ చేశారు. 1704లో ఔరంగజేబు పరిపాలన కాలంలో సిక్కుల పదవ మత గురు గోవింద్ సింహ్ కుటుంబాన్ని వజీర్ ఖాన్ ముస్లిం సైన్యాధిపతి బంధించి, మతం మార్చకపోతే చంపేస్తామని బెదిరించాడు. తొమ్మిది సంవత్సరాల వయసు జోరావర్ సింగ్, ఆరు సంవత్సరాల ఫతే సింగ్‌లు మతం మార్చడానికి నిరాకరించి, వీర మరణం స్వీకరించారు. వారిని గోడలో కట్టి సమాధి చేశారని సత్యం తెలిపారు. ఈ ఘటన స్మరణార్థం ప్రధాని నరేంద్ర మోదీ డిసెంబర్ 26ను జాతీయ వీర బాలల దినోత్సవంగా ప్రకటించారని, కేంద్ర ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహిస్తోందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇలాంటి వీర చరిత్రను మరుగుపరిచి, ఔరంగజేబు, అక్బర్‌ల పేరిట తప్పుడు చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చిందని ఆయన దుయ్యబట్టారు. పాఠశాలలు, కళాశాలలు, మండల కేంద్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఈ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించి, విద్యార్థులు, యువతలో దేశభక్తి, దైవభక్తి పెంపొందించాలని డిమాండ్ చేశారు. భారతీయ యోధుల వీరగాథలు, ముస్లిం చాందసవాదుల దాడుల చరిత్రను తల్లడి తరానికి తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి, జిల్లా కార్యదర్శులు, అభియాన్ కమిటీ సభ్యులు సాంబారి కళావతి, తుకారాం గౌడ్, పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, జిల్లా సీనియర్ నాయకులు కస్తూరి సత్యం, స్థానిక సిక్కు గురువు బబుల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన నాయకుడు వంగవీటి రంగా

**వంగవీటి రంగా ఆశయాలను, సిద్ధాంతాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి**

**కూకట్ పల్లి, డిసెంబర్ 26 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, బీజేపీ సీనియర్ నాయకులు కాంతారావు, జనసేన కూకట్ పల్లి పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ తో పాటు పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు, కళాకారులు హాజరై రంగా విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మోటేపల్లి భరత్ కుమార్ మాట్లాడుతూ వంగవీటి మోహన్ రంగా త్యాగం, సేవాభావం, ప్రజల పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతను యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రంగా ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆయన తెలిపారు.





## మైనార్టీ శాఖ మంత్రికి కార్మిక సమస్యలపై వినతి పత్రం అందజేసిన - రాష్ట్ర అధ్యక్షులు బడే సాబ్

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 26(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ని జూబ్లీహిల్స్, హైదరాబాద్ లోని వారి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ తురక కాశ కార్మికుల సమస్యలపై రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్ మర్యాదపూర్వకంగా కలిశారు. గత సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మైనార్టీ స్టోన్ కట్టర్స్ కార్మికులకు హ్యాండ్ గ్రైండర్, మిషన్లు, జనరేటర్లు అందజేస్తామని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కోత్వాల్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే, గత బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం వల్ల ఈ పథకం అమలుకాకపోయిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ రహీం, భువనగిరి జిల్లా అధ్యక్షులు షేక్ కరీం, మెడ్చల్ జిల్లా అధ్యక్షులు షేక్ మౌలానా, రహీం షరీఫ్ పాల్గొన్నారు

## బిజెపి పోరాటం విజయవంతమైంది : వీరకర్ణ రెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ ఉన్న పురపాలక సంఘాలను జిహెచ్ఎంసి లో విలీనంలో భాగంగా బడంగ్పేట్ కార్పొరేషన్ ను చార్మినార్ జోన్ లో విలీనానికి వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ చేసిన పోరాటంతోనే బడంగ్పేట్ కార్పొరేషన్ శంషాబాద్ జోన్ లోకి మార్చడం జరిగిందని ఆనందం వ్యక్తం చేసిన భారతీయ జనతా పార్టీ బడంగ్పేట్ కార్పొరేషన్ క్లస్టర్ 2 అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం నాడు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తరఫున ప్రజాక్షేత్రంలో అలుపెరుగని పోరాటం చేసి కార్పొరేషన్ పరిధిలోని మునిసిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం అందుకు పూర్తి మద్దతు తెలిపిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, కార్పొరేషన్ పరిధిలోని అన్ని కాలనీల అసోసియేషన్ సంఘాలు అందెల శ్రీరాములు పిలుపుమేరకు పార్టీలకు అతీతంగా సంతకాల సేకరణతో స్ఫూర్తి కనబరిచిన మద్దతుదారులందరికీ కార్పొరేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు రామిడి వీరకర్ణ రెడ్డి తెలిపారు. కార్పొరేషన్ ప్రజల ఆకాంక్ష మేరకు బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ శంషాబాద్ జోన్ లో కలపడం జరిగిందని మన పోరాటం, మన విజయం ప్రజలు ఎప్పటికీ మర్చిపోరంటూ చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డికి, భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అందేల శ్రీరాములు యాదవ్ కు అభినందనలు తెలియజేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# జ్ఞానం లేకపోవడమే అజ్ఞానం- బ్రహ్మర్షి పత్రీజీ

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కడ్తాల్ లోని మహేశ్వర మహాపిరమిడ్ లో ప్రతి సంవత్సరం కుంభమేళా జరుగుతుందన్నారు పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మూమెంట్ సహావ్యవస్థాపకురాలు స్వర్ణమాల పత్రీజీ. ఎక్కడ అయితే ధ్యానులంటారో అదే కుంభమేళని స్పష్టం చేసారు. కైలాసపురికి వేలాదిగా ధ్యానులు తరలివచ్చి ఇక్కడ ధ్యానం చేసి శక్తివంతులవుతున్నారన్నారు. బ్రహ్మర్షి పత్రీజీ వెనకుండి ధ్యానులందరినీ ముందుకు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ధ్యానులందరిలోనూ బ్రహ్మర్షి ప్రతీజీ ఉన్నారని, ప్రతి ఒక్కరూ ధ్యానం చేయాలి, ఆనందంగా ఉండాలని ఆయన కోరుకున్నారని తెలిపారు. కైలాసపురికి వస్తే మరో ప్రపంచానికి వచ్చినట్టు ఉంటుందని, ఇక్కడ ఎంతో మంది ఆత్మీయులు, కొత్తవాళ్లు పరిచయం అవుతారన్నారు. అందరినీ ఆదరించడం, అందరినీ ప్రేమగా చూడడం, వారికి ఏమీ కావాలో చేయడమే పీఎస్ఎస్ఎం లక్ష్యమని తెలిపారు. కైలాసపురి మరింత అభివృద్ధి చెందాలని, ఇందుకు ప్రతి ధ్యాని సహాయసహాకారులు అందించాలని కోరారు.

### పుస్తకావిష్కరణ కార్యకరమం

పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మూమెంట్ సహావ్యవస్థాపకురాలు స్వర్ణమాల పత్రీ జీవిత విశేషాలు, అనుభవాలు గురించి రచించిన స్వర్ణామృతం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం బ్రహ్మర్షి పత్రీజీ కూతురు పరిణిత పత్రీ మాట్లాడుతూ స్వర్ణమాల అమ్మ జీవిత విశేషాలు, పీఎస్ఎస్ఎం స్థాపనకు ముందు ఎదుర్కొన్న అనుభవాలు పుస్తకంలో వివరించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా పీఎస్ఎస్ఎం ఆవిర్భావం తర్వాత చోటుచేసుకున్న పరిణామాలన్ని స్వర్ణమాల అమ్మకు తెలుసునని ఈ విషయాలన్నీ పుస్తకంలో పొందుపర్చడం జరిగిందని వెల్లడించారు. అనంతరం ధ్యాన్ మహారాష్ట్ర పుస్తకం, ధ్యాన్ ఒడిశా పుస్తకం, మౌన మహావిజ్ఞాన్ కన్నడ పుస్తకాన్ని స్వర్ణమాల పత్రీ అమ్మ ఆవిష్కరించారు. ధర్మ స్థల ధ్యాన మహా యజ్ఞం పాంప్లెట్స్ ను ది పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయభాస్కర రెడ్డి ఆవిష్కరించారు.

### రూరల్ మాస్టర్స్ సందేశాలు

పత్రీజీ ధ్యాన మహాయాగంలో నిర్వహిస్తున్న రూరల్ మాస్టర్స్ కార్యక్రమంలో తెలంగాణ జోగులాంభ గద్వాల్ జిల్లా ఉధండా పురం కు చెందిన పిరమిడ్ మాస్టర్ ప్రసంగ్యీ సందేశం ఇచ్చారు.



ఏదైనా సాధించగలమన్న సత్యాన్ని తెలుసుకొని తాను ధ్యానమార్గంలోకి వచ్చానని తెలిపారు. తాను గతంలో తాగుడికి బానిస అయ్యానని, తన జీవితం అంతా ఆగమ్యగోచరంగా ఉండేదని, అయితే తన దురలవాట్లన్నీ ధ్యానమనే ఆయుధంతో ఖండించి కొత్త జీవితాన్ని ప్రారంభించానని తెలిపారు. ప్రస్తుతం తన సొంత ఆటోలో తిరుగుతూ విస్తృతంగా ధ్యానం, శాకాహార ప్రచారం చేస్తున్నాని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ ధ్యాన మార్గంలోకి రావాలని కోరారు. ఈ సందర్భంగా ధ్యానం. శాకాహార గీతాలను అధ్బుతంగా ఆలపించి అందరినీ ఆలరించారు.



### ప్యానెల్ డిస్కషన్స్

పత్రీజీ ధ్యాన మహాయాగంలో ఆరోవ రోజు నిర్వహించిన ప్యానెల్ డిస్కషన్ లో ఫ్రీవిల్ వర్స్ స్ ఫ్రీ డెస్టినేషన్ అనే అంశం గురించి చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిరమిడ్ మాస్టర్లు రామారాజు, భీమినేని వంశి, మునిబాబు, అల్లాభక్షి, వెంకట్రామయ్యల, డాక్టర్ బలరాం ప్రతాప్ లు పాల్గొన్నారు. హోస్ట్ గా మాస్టర్ శ్రీధర్ వ్యవహరించారు. ఈ సందర్భంగా భీమినేని వంశికిరణ్ మాట్లాడుతూ ఫ్రీవిల్, ఫ్రీ డెస్టినేషన్ రెండు పరస్పరాధితాలు అని తెలియజేసారు. ఫ్రీ విల్ జోన్ అధ్భుతమైనదని, అయితే స్వేచ్ఛ కూడా ఓ పరిధిలో ఇవ్వబడుతుందని, దీని గురించి ఎవరికి వారు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. అల్లాభక్షి మాట్లాడుతూ ఫ్రీవిల్ అనేది ఒకే నాణానికి ఉన్న రెండు ముఖాలులాంటివని అన్నారు. ఫ్రీవిల్ అయిన, డెస్టినీ అయినా రెండు కూడా ఆలోచనలేనని తెలిపారు. ఫ్రీవిల్ అంటే విచ్చలవిడిగా జీవించడం కాదన్నారు. ధర్మబద్ధంగా నడిచినప్పుడు ఫ్రీవిల్లే విధిగా మారుతుందని తెలిపారు .మన విధిరాతను మార్చుకోవడానికే భూమిపైకి వచ్చామని మునిబాబు వెల్లడించారు.

### సాంస్కృతిక కార్యక్రమాలు

ధ్యాన మహాయాగంలో ఆరోవ రోజు తిరపుతి జిల్లా పుత్తూరులోని త్రినేత్ర పిరమిడ్ మాస్టర్లు ఎంతో అధ్భుతంగా కోలాటం నృత్యం ప్రదర్శించి ధ్యానులను ఉర్రూతలూగించారు. వైజాగ్ కు చెందిన మాస్టర్లు రమణీ బృందం శ్రావ్యంగా ధ్యాన, శాకాహారం,ఆధ్యాత్మిక పాటలు పాడి ధ్యానులకు చక్కటి వినోదాన్ని అందించారు. భారతీయ నాటరాజ నృత్య నిలయానికి చెందిన చిన్నారి జెస్మిత చక్కగా హావభావాలు పలుకుతూ ఎంతో చక్కగా కూచిపూడి నృత్యం చేసి ధ్యానులను అలరించారు.

### ఫ్లూట్ గణేష్ సంగీత నాధ ధ్యానం

పత్రీజీ ధ్యాన మహాయాగంలో ప్రతి రోజు మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంగీత నాధ ధ్యానం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ఆరోవ రోజు వేణు విద్వాన్ ఫ్లూట్ గణేష్ బృందం అధ్భుతంగా వేణునాధ సంగీత నాధ ధ్యానం నిర్వహించి ధ్యానులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ధ్యానులు పాల్గొని రెండు గంటల పాటు ఎంతో శ్రద్ధగా ధ్యాన సాధన చేసి ఎంతో మనశాంతిని, ఆనందాన్ని పొందారు.

# ముద్దసాని నరసింహారెడ్డి మొగిలిపాక గ్రామానికి చేసిన సేవలు మరువలేనివి

- ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి
- మొగిలి పాకలో గ్రామంలో నరసింహారెడ్డి విగ్రహావిష్కరణ



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** ప్రజలమనిషిగా మొగిలిపాక గ్రామాన్నికుటుంబగా భావించి అనేక సేవలు అందించారని, సర్పంచిగా,మచ్చగిరి లక్ష్మీనరసింహస్వామి గుట్ట ధర్మకర్తగా,అనేక బాధ్యతలలో ప్రజలకు సేవలు అందించడం జరిగిందనీ ఆలిండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి మాజీ జెడ్పిటిసి వాకిటి అనంతరెడ్డి అన్నారు.అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు ముద్దసాని లక్ష్మారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు.సభకు విగ్రహ నిర్వాహన కమిటీ అధ్యక్షుడు గౌరవాధ్యక్షులు మామిడి సత్తిరెడ్డి అధ్యక్షత వహించి వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నేను నా కుటుంబం, ఇతరులతో సంబంధం లేదనే విధంగా జీవితాలు గడుపుతున్న నేటి సమాజంలో మొగిలిపాక గ్రామంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా,సమస్య పరిష్కారం అయ్యేంతవరకు,తన వెంటే ఉండి ధైర్యం చెప్పి సమస్య పరిష్కరించి నటువంటి గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ముద్దసాని నరసింహారెడ్డికి నివాళులు అర్పించడం అంటే తన పనిని కొంత మానుకొని సమాజంలో తోటి వారి కి అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందించి పనిచేయడమే వారికి ఇచ్చే నిజమైన నివాళులర్పించడం అవుతుందని అని వక్తలు కొనియాడారు, నేటి యువత ఆదర్శంగా తీసుకొని కుటుంబంతోపాటు,ప్రజాసేవలో కొంత సమయాన్ని సమాజానికి ఇవ్వాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వలిగొండ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,మాజీ కార్పొరేటర్ ఎంపల్ల అనంతరెడ్డి, కంచన పల్లి సర్పంచ్ రేసు బుచ్చిరెడ్డి,పబ్బు ఎల్లయ్య,మాజీ సర్పంచ్ మొగిలిపాక గోపాల్,రచ్చ యాదగిరి శ్రీధర్ రెడ్డి పులిపలుపుల రాములు,కుమారులు ముద్దసాని నరోత్తంరెడ్డి సుమతి, నవీన్ రెడ్డి వసంత,దుర్గారెడ్డి నళిని,బీజేపీ నాయకులు మద్రి మోహన్ రెడ్డి,సుంకి శాల మాజీ సర్పంచ్ చెరుకు శివయ్య, జంగారెడ్డి,చిలుగురి సత్తిరెడ్డి,గీత సంఘం అధ్యక్షుడు పబ్బు నర్సింహ,యాదవ సంఘం అధ్యక్షుడు మల్లేశం, భజరంగ్, స్నేహ, యూత్, సభ్యులు కమిటీ అధ్యక్షులు సింగం శ్రీనివాస్ నవీన్ మచ్చ మల్లేశం, పాల్గొన్నారు.



# ఘనంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**

**కూకట్ పల్లి, డిసెంబర్ 26 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ తో కలిసి టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ హాజరయ్యారు. నరేందర్ రెడ్డి కి పూలబోకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో సన్మానించారు. పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. నిత్యం ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని, సీఎం రేవంత్ రెడ్డికి పాలన లో మంచి సలహాలు ఇచ్చి ప్రజల్లో ప్రభుత్వం పట్ల మరింత గౌరవం పెరిగేలా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఇన్చార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు భూపాతి రెడ్డి, జిహెచ్ఎంసి లో ఫ్లో లీడర్ ద్వారపల్లి రాజశేఖర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఛాంపియన్ సినిమా విజయోత్సవ వేడుకలు

**ఆనందోత్సాహాలతో ఉద్యోగులకు దుస్తులను పంపిణీ చేసిన పంబి వాసు**

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 26 (క్రైమ్ మిర్రర్) :** హీరో శ్రీకాంత్ తనయుడు హీరో రోషన్ నటించిన ఛాంపియన్ సినిమా డిసెంబర్ 25వ తేదీన విడుదలై ఘన విజయాన్ని సాధించింది. ఈ సినిమా విజయోత్సవం సందర్భంగా శుక్రవారం చింతల్ లోని షా సినిమా థియేటర్ లో పంబి వాసు 40 మంది సిబ్బందికి చీరలు, బట్టలు పంపిణీ చేశారు. హీరో శ్రీకాంత్ స్నేహితుడు పంబి వాసు, అతని స్నేహ బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఛాంపియన్ సినిమా హిట్ అయిన సందర్భంగా ఆనందోత్సాహాలతో కేక్ కట్ చేసి ఉద్యోగులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పంబి వాసు మాట్లాడుతూ తన స్నేహితుని తనయుడు హీరో రోషన్ కు శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో మరిన్ని సినిమాలు తీసి విజయాల్ని సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు బంటు ప్రవీణ్, మహేందర్, శ్రీనివాస్, గణేష్, సాజిత్, విష్ణు, నవీన్, సంతోష్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి వేడుకలు



- ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం

**కూకట్ పల్లి, డిసెంబర్ 26 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మోటేపల్లి భరత్ కుమార్ ఆధ్వర్యంలో స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి వేడుకలు టెంపుల్ బస్ స్టాప్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం నాయకులు దాదె వెంకట్ పటేల్, ఇప్ప రాకేష్ పటేల్, పంతం వెంకటేష్ పటేల్, కుల్ల రాజు పటేల్ హాజరై రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వీరితో పాటు పగడాల వెంకటేష్, శ్యామ్, పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు, కళాకారులు, సామాజిక కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా సామాన్య ప్రజల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన ధీర నాయకుడని కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నేతగా రంగా గుర్తింపు పొందారని తెలిపారు. పేదలు, బడుగు వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఆయన చేసిన సేవలు నేటికీ స్ఫూర్తినిస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం కూకట్ పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మోటేపల్లి భరత్ కుమార్ మాట్లాడుతూ వంగవీటి మోహన్ రంగా త్యాగం, సేవాభావం, ప్రజల పట్ల ఆయనకు ఉన్న అపార నిబద్ధతను నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. రంగా ఆశయాలు, సిద్ధాంతాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని, ఆయన చూపిన ధైర్యం, సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. అలాగే రంగా ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కాపు వెల్ఫేర్ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని, సమాజంలో ఐక్యత, న్యాయం, సమానత్వం కోసం తాము ఎప్పుడూ ముందుంటామని అసోసియేషన్ నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాపు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం ప్రతినిధులు, స్థానిక నాయకులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగా కి ఘనంగా నివాళులు అర్పించారు.



# పలిమెల మండలంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పర్యటన

- స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయం చేయద్దు
- అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండటమే నిజమైన రాజకీయం : పుట్ట మధు

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శుక్రవారం పలిమెల మండలంలో పర్యటించారు. ఈ పర్యాటలో భాగంగా సర్వాయి పేట గ్రామంలో లంగరి రవీందర్ నివాసంలో నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ..స్వార్థ ప్రయోజనాల కోసం నాయకులు వస్తుంటారు పోతుంటారు కానీ క్యాడర్ ధైర్యమే పార్టీకి బలమని అన్నారు. ప్రజా తీర్పును గౌరవించి ప్రజలకు అందుబాటులో ఉండాలే కానీ మనోధైర్యం కోల్పోవద్దని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ నాయకులు, కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. మండలానికి చెందిన ఓ నాయకులు పార్టీ మారితే అన్నా మేమున్నాం అంటూ ఈ ప్రాంతానికి చెందిన కార్యకర్తలు ముందుకు రావడం అభినందనీయమని ఆయన కొనియాడారు. సర్పంచ్ ఎన్నికల్లో ఓటమిని ఏదో కోల్పోయామనే భావన ఉండవద్దని, ఓటమి గెలుపుకు పునాది అని ఆయన తెలిపారు.



స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త, నాయకుడు సైనికుల్లా పనిచేశారని ఆయన కొనియాడారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యం చేయడంలో భాగస్వాములం కావాలన్నారు. ప్రజల గుండెల్లో గులాబీ జెండా చెరగని ముద్రలా ఉంటుందని, పరిస్థితుల కారణంగా ప్రజాతీర్పు మారుతుందన్నారు. అధైర్యపడవద్దని బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు మనకు అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.

# కమ్యూనిస్టులు లేని పోరాటాలు లేవు.



**మంచిర్యాల,** కమ్యూనిస్టులు లేని పోరాటాలు లేవని, బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం వారి హక్కుల కోసం నిరంతరం ప్రజల పక్షాన కార్మికుల కర్షకుల పక్షాన పోరాటాలు చేస్తున్నటువంటి పార్టీ సిపిఐ అని, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ అన్నారు. సిపిఐ పార్టీ 101 వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం సీపిఐ పార్టీ మంచిర్యాల జిల్లా కార్యాలయం వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ జెండా ఆవిష్కరణ చేశారు . ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కలవేన శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు .ఒకరికొకరు కేక్ తినిపించుకున్నారు . ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ మాట్లాడుతూ, 26, డిసెంబర్, 1925 న సిపిఐ పార్టీ కాన్పూర్ లో ఆవిరవించినప్పటి నుంచి నేటి వరకు అనేక ఉద్యమాలని, పోరాటాలను నిర్వహించి చట్టసభల్లో కార్మికుల, కర్షకుల, విద్యార్థులకు అనేక చట్టాలు చేసిన ఘనత సిపిఐ పార్టీకి ఉన్నదన్నారు. అదేవిధంగా దేశ స్వతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాట నిర్వహించి అనేకమంది కమ్యూనిస్టులు వీరమరణం పొందడం జరిగిందని, తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి మూడు వేల గ్రామాలను విముక్తి చేసి, పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచడం జరిగిందన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సిపిఐ పార్టీ కీలకపాత్ర పోషించి తెలంగాణ సాధించడంలో సిపిఐ పార్టీ కీలక పాత్ర వహించినదన్నారు. సిపిఐ పార్టీకి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వచ్చే నెల జనవరి 18 న ఖమ్మంలో నిర్వహించే శతయంతి ముగింపు ఉత్సవాల భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని , కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు, మేధావులు, అన్ని వర్గాల ప్రజలు సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు రేగుంట చంద్రశేఖర్, జోగుల మల్లయ్య, ఇప్పకాయల లింగయ్య ,జిల్లా కార్యవర్గ సభ్యులు, ఖలీందర్ అలీఖాన్, లింగం రవి, జిల్లా సమితి సభ్యులు, మిట్టపల్లి పౌలు,మిర్యాల రాజేశ్వర్ రావు, పూజారి రామన్న,వనం సత్యనారాయణ, చాడా మహేందర్ రెడ్డి,సిపిఐ నాయకులు ,బియ్యాల రాజేశం, మారపల్లి రవి,మెరుగు రాజేశం ,గుమాస మల్లేష్,మామిడాల సత్యానారాయణ, సిరికొండ రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీని కలిసిన గోముత్రి గ్రామ సర్పంచ్

**ఆదిలాబాద్ టౌన్, డిసెంబర్ 26, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్య లు గోడం నగేష్ ని భీమ్ పూర్ మండలంలోని గోముత్రి గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గుర్ల నారాయణ శుక్రవారం వారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపిని కలిసి శాలువాతో స న్మానించారు. అనంతరం ఎంపీ గోడం నగేష్ సర్పంచ్ కి అభి నందనలు తెలియజేసి శాలు వతో సత్కరించారు. ఈ కార్య క్రమంలో వారితో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపల్లి గం గాధర్ రావు, గ్రామస్తులు తది తరులు పాల్గొన్నారు.





# చౌటుప్పల్‌లో సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-జనవరి 18న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి

-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి

**చౌటుప్పల్.డిసెంబర్ 26. క్రైమ్ మిర్రర్ :** భారత కమ్యూనిస్టు పార్టీ వంద వసంతాల ముగింపు ఉత్సవాల సందర్భంగా శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని మండల పార్టీ కార్యాలయంపై సిపిఐ జెండాను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26వ తారీఖున ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్లో ఆవిర్భవించిందని నాటి నుండి నేటి వరకు పేద ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలపై ప్రజా పోరాటాలు నిర్వహించిన పార్టీ సిపిఐ అని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది ప్రాణ త్యాగాలు చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచిన ఘన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే దక్కిందన్నారు. గత 100 సంవత్సరాల కాలంలో అనేక ఆటుపోట్లు వచ్చిన ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉందని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలు భాగంగా జనవరి 18వ తేదీన ఖమ్మం జిల్లా కేంద్రంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, మేధావులు పాల్గొని ఈ యొక్క బహిరంగ సభ ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి ,సహాయ కార్యదర్శి ఉడత రామలింగం, కొండూరు వెంకటేష్,టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్, రొండి నరసింహ, దాసరి మనోహర్,నీల బిక్షపతి, బోయ మంకులు, దాసరి కృష్ణ, బెదరకోట యాదయ్య, ఉబ్బు దర్శన్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి తదితరులు(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)

# బిజెపి పోరాటంతోనే జోనల్ మార్పు

**బడంగ్పేట్ కేంద్రంగానే జోనల్ కార్యాలయం ఏర్పాటు చేయాలి : కొలను శంకర్ రెడ్డి**



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** శివారు మున్సిపాలిటీలను జిహెచ్ఎంసి లో విలీనంలో భాగంగా బడంగ్పేట్ కార్పొరేషన్ ను చార్మినార్ జోన్ నుండి నూతనంగా ఏర్పర్చిన శంషాబాద్ జోన్ కు మార్చడం భారతీయ జనతా పార్టీ విజయంగా పేర్కొంటున్నామని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలను శంకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొలను శంకర్ రెడ్డి మాట్లాడుతూ పురపాలక సంఘాలను ఎటువంటి ప్రణాళిక లేకుండా ప్రజలకు ఇబ్బందులు తలెత్తే విధంగా జిహెచ్ఎంసి లో విలీనానికి వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున పోరాటం చేసిందని అందులో భాగంగానే కొత్త జోన్లను ఏర్పాటు చేసిందని, కానీ బడంగ్పేట్, మీర్పేట్, ఆదిభట్ల, పెద్ద అంబర్పేట్, తుర్కయంజాల్, జల్పల్లి, శంషాబాద్, తుక్కుగూడ కేంద్రంగా బడంగ్పేట్ లో జోనల్ కార్యాలయం ఏర్పాటు చేయాలని గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్, బడంగ్పేట్ మీర్పేట్ సర్కిల్ అధికారులకు వినతిపత్రం రూపంలో కోరడం జరిగిందని, బడంగ్పేట్ లోనే జోనల్ కార్యాలయం ఏర్పాటు చేయాలని లేనియెడల దీనికి పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఈ ప్రాంత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బాధ్యత వహించాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ తరఫున పోరాటానికి సిద్ధమవుతామని తెలిపారు.

# స్వాతంత్ర సమరయోధుడు ఉద్ధంసింగ్ జయంతి వేడుకలు



**మందమర్రి టౌన్ డిసెంబర్ 26 క్రైమ్ మిర్రర్:** మందమర్రి పట్టణంలోని మాజీ ఆర్మీ జవాన్, ప్రస్తుత ఎస్ అండ్ పిసి ఉద్యోగి రాజేష్ ఫీహ్వాల్ - రాణి ఫీహ్వాల్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు ఉద్ధంసింగ్ జయంతిని శు క్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి పాఠశాల ఉపాధ్యాయులు పురుషోత్తం, జీవన్ హాజరై మాట్లాడుతూ ఉద్ధంసింగ్ జననం (షేర్ సింగ్) డిసెంబర్ 26,1899 పంజాబ్ లోని సునమ్ గ్రామంలో షేర్ సింగ్ గా జన్మించారు.ఒక భారతీయ విప్లవకారుడు జలియన్ వాలాబాగ్ మారణ హెూమానికి ప్రతీకారంగా లండన్ లో మైఖేల్ ఓ డైయర్ ను హత్య చేసి అమరుడైన యోధుడు బాల్యంలో తల్లిదండ్రులను కోల్పోయి అమృత సర్ లోని అనాధాశ్రమంలో పెరిగిన సింగ్ 1919 నాటిఆ ఊచ కోతకు సాక్షిగా నిలిచి, 21 సంవత్సరాల తర్వాత ప్రతి కారం తీర్చుకున్నాడు. ఆయనను షహీద్- ఇ - ఆజం గొప్ప అమరుడని పిలుస్తారు. గదర్ పార్టీ విదేశాల్లోని భారతీయులను ఏకంచేసి వలస పాలలను కూల్చి వేయడానికి గదర్ పార్టీలో చేరాడు.జైల్లో ఉన్నప్పుడు ఆయన తన పేరును రామ్ మహమ్మద్ సింగ్ ఆజాద్ గా మార్చుకున్నాడు.1940 మార్చి 13న జలియన్ వాలాబాగ్ మారణ హెూమానికి కారణమైన మైఖేల్ ఓ డైయర్ ను లండన కాక్స్టన్ హాల్ లో కాల్చి చంపారు.ఈ హత్యకు గాను ఆయనకు ఉరిశిక్ష విధించబడింది జూలై 31, 1940న లండన్ లో ఉరి తీయబడ్డారు. ఉదమ్ సింగ్ ధైర్యం, దేశభక్తి ప్రతీకగా నిలిచారు, ఆయన త్యాగాన్ని గౌరవిస్తూ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆయన పేరు మీద ఉద్ధంసింగ్ నగర్ అనే జిల్లాను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ. తిరుమలేష్,తదితరులు పాల్గొన్నారు.

# పోరాటయోధుడు, పేదల ఆరాధ్యదైవం కామ్రేడ్ కెవల్ కిషన్





**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 26:** పేదల సంక్షేమం కోసం పరితపించిన పోరాట యోధుడు కామ్రేడ్ కేవల్ కిషన్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు అన్నారు. శుక్రవారం కేవల్ కిషన్ వర్ధంతి సందర్భంగా చిట్కుల్ ఎన్ఎంఆర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. మెదక్ జిల్లా చేగుంట మండలం పొలంపల్లి గ్రామంలో స్వర్గీయ కేవల్ కిషన్ ముదిరాజ్ స్మారకర్తము నిర్మించిన సమాధి వద్ద ప్రతి సంవత్సరం ఆయన వర్ధంతి రోజున నిర్వహించే జాతర ఎంతో ప్రసిద్ధి చెందింది అని నీలం మధు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల హక్కుల కోసం పోరాటం చేసి ప్రజల కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు కేవల్ కిషన్ అన్నారు. మెదక్ ప్రాంతంలోని జమిందారుల ఆగడాలతో విసిగి వేసారిన పేదలను ఒక్కటి చేసి ప్రజాపోరాటాలు నిర్వహించారని తెలిపారు. దున్నేవాడికే భూమి అంటు భూ పోరాటాలు చేసి పేదలకు భూములు పంచి పెట్టారని కొనియాడారు. అలాగే కార్మికుల కోసం అనేక పోరాటాలు చేసి హక్కుల సాధనకు కృషి చేశాడన్నారు. అలాంటి మహనీయున్ని ప్రజలు స్మరించుకుంటు ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన సమాధి చుట్టూ ఎడ్లబండ్లను తిప్పుతూ జాతరను చేయడం ప్రశంసనీయమని తెలిపారు. ప్రజల కోసం జీవించి ప్రాణాలర్పించిన మహనీయులని ప్రజలు తమ గుండెల్లో పెట్టుకొని కొలుస్తారనడానికి నిదర్శనమే కెవల్ కిషన్ పోరాటం అన్నారు. అలాంటి మహనీయుని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువతరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మణిదీప్, దానంపల్లి సుజాతసత్యం, గీతనరేందర్, కృష్ణ, నాయకులు శ్రీనివాస్,మహేష్, గణేష్, ప్రవీణ్, రంజిత్, తధితరులు పాల్గొన్నారు.



# వంగవీటి రంగ ఒక కులానికి, వర్గానికి చెందిన నాయకుడు కాదు

- బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిన వ్యక్తి వంగవీటి మోహన రంగ
- టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, డిసెంబర్ 26 (క్రైమ్ మిర్రర్) :** బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి ప్రజలకు అవసరమైన సహాయం చేసేందుకు వంగవీటి మోహన రంగా ఎప్పుడూ ముందుండేవారని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కొనియాడారు. రంగా 37వ వర్ధంతి సందర్భంగా ఆయన అభిమానులు కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో గల కెపిహెచ్బి కాలనీ బస్టాండ్ లో ఉన్న మోహన్ రంగా విగ్రహం వద్ద నివాళి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బండి రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేస్తూ అండగా ఉండే రంగా ఆశయాలను ఆదర్శంగా తీసుకొని మన పార్టీ నాయకులు ముందుకు సాగాలని రమేష్ పిలుపునిచ్చారు. రంగా ఒక కులానికో వర్గానికో మాత్రమే నాయకుడిగా తాను భావించడం లేదన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అన్న సంతర్పణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, తూము వినయ్ కుమార్, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, కరుణాకర్ నాయుడు, గంధం రాజు, రాఘవేంద్ర, ఎల్ రాజా, తూము సంతోష్, ఫణి కుమార్, అక్బర్, భాస్కర్, అప్పారావు, భరత్ కుమార్, రంగమోహన్, పృధ్వి, రజిత, రేష్మ, సుజాత, రంగా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వడ్డేపల్లి లో సిసి రోడ్డుకి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 26:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండల్ లోని ఎస్సికాలనిలలో, ఎస్సి ఆర్ ఆర్ గ్రాంట్ ధ్వార మంజురైనా సిసి రోడ్లను శుక్రవారం నాడు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. రొయ్యపల్లి, అక్వంచ గూడ, షేరా?న్ పల్లి, నాగారం, రెండ్లగూడ, కోడిప్యాక, ఎలమ్మ గూడ, వడ్డేపల్లి, కోనంపేట, ముచ్చర్ల, తుర?ల ఖానాపూర్, మల్కాపూర్, నస్తిపూర్, మంగాపూర్ గ్రామాలలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు, మండల్ మాజీ ఎంపీపీ, మాజీ జడ్పీటీసీ, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపిటీసీ లు, సీనియర్ నాయకులు, యువనాయకులు కార్యకర్తలు, బి ఆర్ ఎస్ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు.